క్లుప్తంగా

జిల్లా అభివృద్ధికి సహకరించాలి



స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నూతన రాష్ట్ర మంత్రులను కోరారు. సెక్రటేరియట్‌లో మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్, పరిశ్రమల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు ఉన్నారు.

హక్కుల సాధనకు పోరాడాలి



జడ్చర్ల టౌన్: తెలంగాణ సిద్ధాంతకర్త స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తిగా బీసీ హక్కుల సాధనకు పోరాడుదామని బీసీజాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బాదేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీజాగృతి సేన నాయకులు నిరంజన్, నర్సింహులు, విజయ్‌కుమార్, శేఖర్, భీంరాజ్, చెన్నయ్య, హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణమాంబ పల్లకీసేవ



అడ్డాకుల: మండలంలోని కందూర్‌లో వెలిసిన శ్రీనిర్మలానంద కృష్ణమాంబ ఆరాధనోత్సవాలు శనివారం ముగిశాయి. ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో చివరిరోజు ఆలయం వద్ద పల్లకీసేవ నిర్వహించారు. కృష్ణమాంబ చిత్రపటం, పాదుకలను పల్లకీలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. చెక్క భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు వేస్తూ భక్తులు సందడి చేశారు. పల్లకీసేవ రామలింగేశ్వరస్వామి ఆలయం వవరకు చేరింది. అక్కడ అమ్మవారి చిత్రపటం, పాదుకలకు స్వామివారి కోనేరులో అవబృతస్నానం చేయించి తిరిగి ఆలయంలో ఉంచారు. రాత్రి మహాపాదుక పూజతో ఉత్సవాలు ముగిశాయి.

విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్స్



మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని కోడూర్ శివారులోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు మాజీ ఎంపీపీ సుధాశ్రీ శనివారం స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్‌గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

నవాబ్‌పేట: మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన వ్యక్తి తన టిప్పర్‌లో అక్రమంగా కృత్రిమ ఇసుక తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. శనివారం మల్లారెడ్డిపల్లికి చెందిన శివలింగం ఉదండాపూర్ రిజర్వాయర్‌లో కృత్రిమ ఇసుక తయారు చేసుకుని మండల కేంద్రానికి వస్తుండగా పోలీసులు విశ్వసనీయ సమాచారంతో అడ్డుకుని టిప్పర్‌ను సీజ్ చేసి, లారీ యజమానిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

నేడు జ్యోతిరావు, సావిత్రీ బాయి విగ్రహావిష్కరణ

మహబూబ్‌నగర్ రూరల్: అర్బన్ మండలంలోని బోయపల్లి రెవెన్యూ వార్డులో బీసీ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు ఉంటుందని ఆ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ విచ్చేస్తున్నారని తెలిపారు.



జడ్చర్లలో యోగా దినోత్సవం పురస్కరించుకొని జ్యోతి వెలిగిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



కోయిలకొండ: 'యోగా డే' ఆకృతిలో శ్వేతావిద్యామందిర్ విద్యార్థులు



పిల్లల మర్రిలో యోగాసనాలు వేస్తున్న అధికారులు



జిల్లా కేంద్రంలోని 'నవరత్నాలు' కేంద్రంలో..

యోగాతో ఒత్తిడి దూరం

- జిల్లా న్యాయమూర్తి పాపిరెడ్డి, ఎస్పీ జానకి
- ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాసనాలు వేసిన అధికారులు, పోలీసులు, ఖైదీలు



జిల్లా కోర్టులో యోగా చేస్తున్న జడ్జిలు, బార్ అసోసియేషన్ సభ్యులు

సాక్షి, నెట్‌వర్క్: ప్రతిఒక్కరూ యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యోగాతో శారీరక, మానసికంగా బాగుంటామని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో యోగా శిక్షకుడు జీవన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కళ్యాణ్ చక్రవర్తి, శారదాదేవి, శ్రీదేవి, రాజరాజేశ్వరి, ఈశ్వరయ్య, రాధిక, మమతారెడ్డి, మునావర్ హుస్సేన్, భావన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి పాల్గొన్నారు.

❖ నిత్య జీవితంలో ఒత్తిడిలను అధిగమించి యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. ఆయుష్, జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లలమర్రిలో శనివారం యోగా దినోత్సవం నిర్వహించారు. అదనపు కలెక్టర్‌తోపాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో అయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో కృష్ణ, డీఎఫ్‌వో సత్యనారాయణ, డీడబ్ల్యూఓ జరీనా, డీపీవో పార్థసారథి, డీఆర్డీఓ నర్సింహులు, ఎల్‌డీఎం భాస్కర్, పరిశ్రమల శాఖ జీఎం ప్రతాప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

❖ జిల్లా పరేడ్ మైదానంలో ఎస్పీ జానకి, 250మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నుంచి ప్రొఫెసర్ డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో యోగాసనాలు, మెడిటేషన్ నిర్వహించారు.

❖ మహబూబ్‌నగర్ జిల్లా జైలులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ నుంచి శ్రావణ్‌కుమార్ ఖైదీలతో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వెంకటేశం, జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ జైలర్స్ గణేశ్, నాయుడు పాల్గొన్నారు.

❖ నవరత్నాలు శిక్షణ కేంద్రం పర్యవేక్షకుడు మనోహర్ ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినులు యోగాసనాలు వేశారు. యోగా శిక్షకులు బాలమణి, శ్రీజారెడ్డి, 'నవరత్నాలు' ఇన్‌చార్జి నిజలింగప్ప, ఫ్యాకల్టీలు కవిత, గౌతమి, భవాని, అనూష పాల్గొన్నారు.

❖ జిల్లా కేంద్రంలోని మహర్షి పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలు వేశారు. కరస్పాండెంట్ మల్లేశ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు యోగాసనాలు వేశారు. కరస్పాండెంట్ శ్రీనివాసయ్య, వెంకట్రాములు, యాదిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్, ప్రిన్సిపాల్ కొండస్వామి పాల్గొన్నారు.

❖ మిడ్జిల్ చేయూత సంస్థ ఆధ్వర్యంలో సెయింట్ మేరీరిస్ పాఠశాల, అన్ని ప్రభుత్వ పాఠశాలలో యోగాసనాలు వేయించారు.

❖ దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ఆవరణలో పట్టణ ప్రముఖులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, చంద్రయ్య, యజ్ఞభూపాల్‌రెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు. జీనుగరాల, బస్వాయపల్లి తదితర గ్రామాల్లో యోగా దినోత్సవం నిర్వహించారు.

❖ గండీడ్ మండలంలోని వెన్నాచేడ్, రెడ్డిపల్లి, చిన్నవార్వాల్, కొమ్మిరెడ్డి, రుసుంపల్లిలో రిటైర్డ్ డిప్యూటీ భద్రయ్య, హెచ్ఎం మల్లికార్జున్, చంద్రకాంత్, అరుణ యోగాసనాలు వేశారు.

❖ అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని పాఠశాలల్లో విద్యార్థులతో ఆయుర్వేద ఆస్పత్రి వద్ద డాక్టర్ లావణ్య యోగాసనాలు చేయించారు. వేములలో టీకే నర్సింహులు యోగా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాగార్జున్‌రెడ్డి, కొండారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణు, భీమన్న, వెంకటేశ్ పాల్గొన్నారు.

❖ నవాబ్‌పేట మండలంలోని మరికల్, నవాబుపేట, ఇప్పటూర్ పాఠశాలలో యోగా డే నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు కాకర్లపహడ్ ఎంపీడీఓ జయరాంనాయక్ పాల్గొని యోగాసనాలు వేయించారు. కాకర్లపహడ్, రుద్రారంలో చెరువు చెంత యోగాసనాలు వేశారు. లక్ష్మీనారాయణ, గణేశ్, సుధాకర్‌జీ, మధుసూదన్‌రెడ్డి, ఎంపీఓ భద్రునాయక్, ఏపీఓ జ్యోతీ, శ్రీనివాస్, సునీల్, సందీప్, కుమార్ తదితరులు ఉన్నారు.

❖ కావేరమ్మపేట వద్ద ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలు పద్మం ఆకారంలో వేసిన యోగాసనాలు అలరించాయి. అలాగే యోగా అక్షరాలతో విద్యార్థులు యోగ విశిష్టతను చాటారు.

❖ జడ్చర్లలోని షైవాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొని జ్యోతి వెలిగించి యోగా సాధనను ప్రారంభించారు. అనంతరం యోగా, ధ్యానం చేయించారు. కార్యక్రమంలో షైవాక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలతతోపాటు పలువురు పాల్గొన్నారు. బీఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

❖ కోయిలకొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, పారుపల్లి శ్వేతావిద్యామందిర్, శ్రీవీరభద్ర పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

❖ కౌకుంట్ల మండలం తిర్మలాపురం సమీపంలోని చెరువు కట్టపైకి గ్రామస్తులంతా చేరి యోగాసనాలు వేశారు.

❖ రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని రంగారెడ్డిగూడ పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు.

పీయూలో యోగా దినోత్సవం

పీయూలో విద్యార్థులు, అధ్యాపకులు శనివారం యోగాసనాలు వేశారు. వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేశ్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ, ప్రిన్సిపాల్ రవికాంత్, కరుణాకర్‌రెడ్డి, కృష్ణయ్య, రవికుమార్, అజయ్‌కుమార్, గాలెన్న, ఈశ్వర్, జ్ఞానేశ్వర్, శివకుమార్‌సింగ్ పాల్గొన్నారు.



యోగా చేస్తున్న ఎస్పీ జానకి



తిర్మలాపురం చెరువు కట్టమీద..



బాలానగర్: రంగారెడ్డిగూడలో..



జడ్చర్ల పట్టణంలో..



జడ్చర్ల: బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో..



దేవరకద్రలో నాయకులు, పట్టణ ప్రముఖులు



రుద్రారంలో చెరువు చెంత గ్రామస్తులు



ప్రశాంతి నికేతన్ పాఠశాలలో..



జిల్లాకేంద్రంలోని మహర్షి పాఠశాలలో..

పుర కార్మికుల సమ్మె నోటీసు



దేవరకద్ర: జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెకు మద్దతుగా దేవరకద్ర మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు కమిషనర్ లక్ష్మారెడ్డికి శనివారం సమ్మె నోటీసును ఇచ్చారు. సమ్మెకు మద్దతుగా విధులను బహిష్కరిస్తామని కార్మికులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ ఆరోపించారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో కార్మిక సంఘం అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి నరహరి, కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి భాను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ



జడ్చర్ల టౌన్: మండలంలోని గంగాపురం హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జెడ్పీ హైస్కూల్‌లో 15మంది విద్యార్థులకు కాలేజీ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్‌బాటిళ్లు అందజేశారు. 10వ తరగతిలో మంచిమార్కులు సాధించి కళాశాలకు వెళ్తున్న పై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫ్యాకల్టీ ఠాకూర్ రాజ్‌కుమార్‌సింగ్ ద్వారా గ్రామస్తులు, విద్యార్థులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. సంస్థకు 2024లో అధిక విరాళం ఇచ్చిన నందిపేట పవన్‌కు గోల్డెన్ హార్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, చిన్నవయసులోనే విరాళాలు అందించిన స్వప్న, జ్యోతి, ప్రకాశ్‌కు రైజింగ్ హార్ట్ ఆఫ్‌ద ఇయర్ అవార్డును అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బర్హానే బాదెషా దర్గా ఉర్సు ప్రారంభం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదెషా బౌలి వద్ద హజ్రత్ బర్హానే బాదెషా రహెమతుల్లా అలై దర్గా ఉర్సు శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. డాక్టర్ షా మహ్మద్ గయాజ్‌పాషా ఖాద్రీ హకం షరీఫ్ ఆధ్వర్యంలో దర్గాలో గుస్లెషరీఫ్ (జలాభిషేకం) నిర్వహించారు. మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఫైజానే అవులియా ధార్మిక సదస్సులో పలువురు మతపెద్దలు పాల్గొని ధార్మిక సందేశాలిచ్చారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గంథోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు గంథోత్సవం ఊరేగింపు మక్కా మజీద్ నుంచి ప్రారంభమై క్లాక్‌టవర్, పాన్ చౌరస్తా, లైబ్రరీ మీదుగా దర్గా వరకు చేరుకుంటుందని, అనంతరం దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు అందజేస్తామని, రాత్రి 10గంటలకు ఖవ్వాలి ఉంటుందని తెలిపారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం



జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జయశంకర్ తన ఆలోచనలతో ఉద్యమాన్ని ముందుకునడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్లు చైతన్య, దేవ, నాయకులు రామ్మోహన్, నాగిరెడ్డి, బీకేఆర్ పాల్గొన్నారు.

– బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో లెక్చరర్లు నర్మద, శ్రీనివాసులు, సులేమాను, సదాశివయ్య, రాఘవేంద్రరెడ్డి, సతీశ్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ సునీత
- బెస్ట్ అవైలబుల్‌కు లక్కీడిప్‌తో ఎంపిక



లక్కీడిప్ ద్వారా ఎంపిక చేస్తున్న అధికారులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ సునీత అన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద విద్యార్థులను ఎంపిక చేశారు. 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశాల కోసం లక్కీడిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మొత్తం 7 స్కూళ్లు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందులో ఎస్పీ సుబ్బారెడ్డి, లిటిల్ ఎంజిల్స్, కాకతీయ మోడల్ స్కూల్, క్రీస్తుజ్యోతి స్కూల్, బ్రిలియంట్ స్కూల్, ఢిల్లీ ఒలంపియాడ్ స్కూల్, రవీంద్రభారతి ఉన్నట్లు తెలిపారు. ఇందులో మొత్తం 113సీట్లు ఉంటాయి. 2025–26 విద్యాసంవత్సరానికి 1, 5వ తరగతులకు విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సీట్ల ఎంపిక మూడు గ్రేడ్‌లుగా విభజించి సీట్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో లిస్టును వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ ప్రవీణ్, ఏఎస్‌డబ్ల్యూఓ సుదర్శన్, వార్డెన్ కృష్ణమోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

23న ఎస్టీ విద్యార్థులకు లక్కీడిప్

2025–26 విద్యా సంవత్సరానికి గిరిజన శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యార్థుల ప్రవేశాల కోసం ఈనెల 23న కలెక్టరేట్‌లో లక్కీడిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు గిరిజన అభివృద్ధి శాఖ అధికారి జనార్దన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 3, 5, 8 తరగతుల్లో ప్రవేశాల కోసం లక్కీడిప్ నిర్వహించనున్నట్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు.

గండీడ్: మండలంలోని వెన్నాచేడ్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 23న వెన్నాచేడ్‌లోని మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని కోరారు.

రేపు డిగ్రీ కళాశాలలో చూచిరాత కమిటీ సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు చూచిరాత కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుకన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే, జూన్ నెలల్లో నిర్వహించిన డిగ్రీ సెమిస్టర్, రెగ్యులర్, సెమిస్టర్–1 బ్యాక్‌లాగ్ పరీక్షల్లో చూచిరాత కేసుల్లో పట్టుబడిన విద్యార్థులు కమిటీ ఎదుట హాజరై సంజాయిషీ ఇచ్చుకోవాలని సూచించారు.

6 మహిళా సంఘాలకు రూ.కోటి రుణం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 'వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ'లో భాగంగా మహిళా సంఘాలకు మెప్మా అధికారులు బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నారు. తాజాగా శనివారం స్థానిక యూబీఐ మెట్టుగడ్డ బ్రాంచి ద్వారా 6 సంఘాలకు ఏకంగా రూ.కోటి రుణం మంజూరు చేయించారు. ఇందులో పాల్కొండకు చెందిన నాలుగు, తిమ్మసానిపల్లి, హౌసింగ్ బోర్డుకు చెందిన ఒక్కో సంఘం ఉన్నాయి. ఒక్కో గ్రూపునకు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు అందాయి. వారం రోజులలోనే డాక్యుమెంటేషన్ పూర్తి చేయించడంతోపాటు ఆయా గ్రూపు ఖాతాలకు తాజాగా ఈ రుణం జమ అయింది. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఎంసీ లక్ష్మి, సీఓలు దేవమ్మ, నిర్మల, యాదయ్యతోపాటు రుణం పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మరికల్: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ బుచ్చయ్య అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని మణికంఠ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ రహిత వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా రహస్యంగా డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ రాము తదితరులు పాల్గొన్నారు.

ఆరురోజుల తర్వాత వద్దంటే ఎలా?



ధాన్యం లారీల చెంత ఇప్పటూర్ రైతులు

- ధాన్యం అన్‌లోడ్ చేయక పోవడంపై రైతుల ఆందోళన
- అధికారులు, మిల్లర్ల నిర్లక్ష్యంతో అవాక్కైన అన్నదాతలు



రైతుల ధాన్యం వివరాలు

నవాబ్‌పేట: గతవారంలో మండలంలోని ఇప్పటూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయించారు. దాన్ని జిల్లా కేంద్రంలోని ఒక మిల్లుకు పంపించారు. కాగా అక్కడ వారు ఆరురోజులపాటు ఉంచుకొని తీరా శనివారం లారీని దించుకునేది లేదని.. తిరిగి వెనక్కి తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. దీంతో అవాక్కైన రైతులు ఇదేమంటూ ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ వచ్చారు. ఇప్పటూర్‌కు చెందిన గోవు చిన్నయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య, రాంచంద్రయ్య, పాశం వెంకటయ్య కలిసి 542 బస్తాల ధాన్యం విక్రయించారు. కాగా వాటిని ఈనెల 16వ తేదీన ఏపీ 22డబ్ల్యూ 4433 నెంబర్‌గల లారీలో ధాన్యం జిల్లా కేంద్రంలోని లలితా పారాబైల్డ్ రైస్‌మిల్లుకు తరలించారు. కాగా మిల్లర్ ఆరురోజులపాటు లారీని వేయిటింగ్‌లో ఉంచి తీరా శనివారం లారీని వెనక్కి తీసుకెళ్లాలని రైతులకు సూచించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు అన్యాయం చేస్తున్నారని రైతులను ఇంత దారుణంగా మోసం చేస్తారా అంటూ నిలదీశారు. సంబంధిత అధికారులకు చెప్పినా స్పందన లేకపోవడంతో తమకు న్యాయం చేయాలంటూ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులను వివరణ కోరగా.. దించుతామంటూ నాన్చివేత దోరణిలో సమాధానం ఇవ్వడం కొసమెరుపు. జిల్లా అధికారులు రైతులకు న్యాయం చేసి నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.